# India-Uzbekistan Foreign Office Consultations

November 20, 2020

# భారత్-ఉజ్బెకిస్థాన్ విదేశీ కార్యాలయ సంప్రదింపులు

నవంబర్ 20, 2020

భారత్ మరియు ఉజ్బెకిస్థాన్ మధ్య 14వ రౌండ్ విదేశీ కార్యాలయ సంప్రదింపులు 20 నవంబర్ 2020న వర్చువల్ పద్ధతి ద్వారా జరిగాయి. భారత్ తరఫున సెక్రటరీ (పశ్చిమం) శ్రీ వికాశ్ స్వరూప్ నేతృత్వం వహించారు. ఉజ్బెక్ నుంచి రిపబ్లిక్ ఆఫ్ ఉజ్బెకిస్థాన్ విదేశీ వ్యవహారాల ఫస్ట్ డిప్యూటీ మినిస్టర్ గౌరవనీయ శ్రీ ఫర్హాద్ అర్జీవ్ సారథ్యం వహించారు.

సంప్రదింపుల సందర్భంగా, రాజకీయ, ఆర్థిక, రక్షణ, అభివృద్ధి భాగస్వామ్యం, సామర్థ్య నిర్మాణం, దౌత్యపరమైన అంశాలు మరియు సాంస్కృతిక సహకారం సహా విభిన్న రంగాల్లో సహకారాన్ని ఇరు పక్షాలు సమీక్షించాయి. భారతీయ రుణ సదుపాయం (లైన్ ఆఫ్ క్రెడిట్) కింద ఉజ్బెకిస్థాన్‌లో రూపుదిద్దుకుంటున్న ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడంపై ప్రత్యేకంగా దృష్టిసారించారు.

పరస్పర ప్రయోజనం కలిగిన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై ఇరుపక్షాలు అభిప్రాయాలను పంచుకున్నాయి, అలాగే ఐక్యరాజ్య సమితి( యూఎన్) మరియు బహుళపక్ష వేదికలపై సహకారాన్ని మరింతగా పెంపొందించుకోవడానికి అంగీకరించాయి. కోవిడ్-19 మహమ్మారి కారణంగా నెలకొన్న సవాళ్లపై కూడా ఇరు పక్షాలు చర్చించాయి అలాగే ఈ ప్రతికూల ప్రభావం నుంచి బయటపడే మార్గాల గురించి అభిప్రాయాలను పంచుకున్నాయి.

భారత్ మరియు ఉజ్బెకిస్థాన్ మధ్య వాణిజ్యం, ఆర్థిక, శాస్త్ర-సాంకేతిక సహకారంపై 3 డిసెంబర్ 2020న డిజిటల్ వీడియో కాన్ఫరెన్స్ (డీవీసీ) ద్వారా జరగనున్నఅంతర్ ప్రభుత్వ కమిషన్ సమావేశం కోసం ఇరు పక్షాలు ఎదురుచూస్తున్నాయి. పరస్పరం అనువైన తేదీలో తదుపరి రౌండ్ విదేశీ కార్యాలయ సంప్రదింపులను జరిపేందుకు వారు అంగీకరించారు.

**న్యూఢిల్లీ**
**నవంబర్ 20, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.